నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

గురువారం 14 డిసెంబర్ 2023 | THURSDAY, DECEMBER 14, 2023 | ADILABAD | పేజీలు : 8 PAGES


..వివరాలు 2లో

## రోడ్డున పడ్డం

- ప్రభుత్వమే ఆదుకోవాలి
- ఆటో డ్రైవర్ల డిమాండ్
- జన్నారం, ముథోల్‌లో నిరసన

జన్నారంలో మోకాళ్లపై నిలుచొని నిరసన తెలుపుతున్న ఆటో యూనియన్ నాయకులు

## వేడుకలకు వెళ్దామా..

- భీమల్ పేన్ ఉత్సవాలకు సిద్ధమైన ఆదివాసీలు
- మార్గశిర మాసంలో ప్రత్యేక పూజలు
- కాగడాలతో గుహల్లోకి వెళ్లి పుణ్యస్నానాలు

గుహ పక్కన ఉన్న దేవతల విగ్రహాలు


..మధ్యపేజీలో

## ఉట్నూర్‌లో ఐఎస్ఎల్


పోటీల్లో తలపడనున్న హాకీ జట్లు

- ఇంటర్ సొసైటీ లీగ్ పోటీలకు ఏర్పాట్లు
- వచ్చే నెల 17 నుంచి 20 వరకు నిర్వహణ
- ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

..మధ్యపేజీలో


ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మార్కెట్‌యార్డులో పత్తి వాహనాలు

ప్రైవేటు వ్యాపారులకు క్వింటాలుకు రూ.6700తో విక్రయించినట్లు మార్కెట్ సిబ్బంది ఇచ్చిన రసీదు

# పత్తి రైతుకు నిరాశ

- మార్కెటుయార్డులో సహకరించని సిబ్బంది
- నిర్వహణ లోపంతో రైతుల ఇక్కట్లు
- ప్రైవేటు వ్యాపారుల చేతికి పంట
- అందని మద్దతు ధర

### సీసీఐ కొనుగోళ్లు అస్తవ్యస్తం

ఆదిలాబాద్ మార్కెట్‌యార్డులో పత్తి కొనుగోళ్లు అస్తవ్యస్తంగా మారాయి. మార్కెటింగ్ శాఖ అధికారుల నిర్వహణ లోపం ఫలితంగా రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సీసీఐ కేంద్రం వద్ద సిబ్బంది సహకరించకపోవడంతో, ప్రైవేట్ వ్యాపారులకు పంటను విక్రయిస్తున్నారు. దీంతో మద్దతు ధర కూడా అందక, రైతులంతా నష్టపోతున్నారు. కనీసం మార్కెట్‌యార్డులో అవసరమైన సలహాలు, సూచనలు అందించేందుకు కూడా సిబ్బంది ముందుకు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- ఆదిలాబాద్, డిసెంబరు 13 (నమస్తే తెలంగాణ)

.. మధ్యపేజీలో

ఎడ్లబండ్ల మార్కెట్‌లో కొనుగోలు చేయకపోవడంతో వాహనాల మార్కెట్‌కు పత్తిని తీసుకువచ్చిన రైతు



## ప్రాజెక్టులు నిండుగా.. యాసంగికి పండుగ

### భారీ వర్షాలతో నిండుకుండల్లా జలవనరులు

..మధ్యపేజీలో



- ఈ యేడాది 37,864 ఎకరాల్లో పంటలు
- గతేడాదికంటే 8,466 ఎకరాల్లో అదనం
- సాగుకు ఢోకా లేదంటున్న రైతులు
- సంబురంగా సన్నద్ధం

**ఈ ఏడాది జిల్లాలో** పుష్కలంగా వర్షాలు పడగా, యాసంగి సాగుకు ఢోకా లేకుంటైంది. కుమ్రం భీం, వట్టివాగు, చెల్లిమెల(ఎన్‌టీఆర్ సాగర్) ప్రాజెక్టులతో పాటు చెరువులు నిండుకుండలను తలపిస్తుండగా, ప్రస్తుతం పంటలకు నీటి విడుదల కొనసాగుతున్నది. గతేడాది యాసంగిలో 29,398 ఎకరాల్లో పంటలు వేయగా, ఈ ఏడాది 8,466 ఎకరాల్లో అదనంగా సాగు పెరిగింది. ఇప్పటికే యంత్రాంగం ప్రణాళికలు సిద్ధం చేయగా, రైతాంగం సంబురంగా సాగుకు సన్నద్ధమైంది.

- కుమ్రం భీం ఆసిఫాబాద్, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ)